

'కృష్ణ జశిత'కు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: రాష్ట్రస్థాయిలో త్రైక్వాండ్ పోటీల్లో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థిని జి. కృష్ణజశిత అత్యంత అద్భుతంగా రాణించి బంగారు పతకం సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. వివరాల్లోకి వెళితే... కృష్ణ పట్నంలోని అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థిని కృష్ణ జశిత తాడిపత్రిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి త్రైక్వాండ్ పోటీ ల్లో వ్య క్తిగత, మిక్స్డ్ విభాగాల్లో అద్భుతంగా రాణించింది. రాష్ట్రస్థాయి త్రైక్వాండ్ పోటీల్లో బంగారు పతకా న్ని కైవసం చేసుకుంది. శుక్రవారం పాఠశాలలో బంగారు పతకం విజేత కృష్ణ జశితకు అభినందన సభ ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ ఇటీవల తమ పాఠశాలకు చెందిన కృష్ణ జసిత అండర్ 14 విభాగంలో బంగారు పతకాలను సాధించి,జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాదించిందని తెలియజేశారు. ఈ పోటీలలో ఆంధ్రప్ర దేశ్ నుంచి సుమారు ఐదు వందల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. త్రై క్వాండ్ రాష్ట్ర స్థాయి పోటీలలో తమ పాఠ శాలకు చెందిన విద్యార్థినికి బంగారు పతకం రావడం తమకెంతో గ ర్వకారణమని చెప్పారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్రం

-రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు
కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం ఓటమికి ప్రకారం రైతులను ఇబ్బంది పెట్టి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదనంతా దోచిపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందంటూ రైతు సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. శుక్రవారం నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి వీఆర్సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి మాట్లాడుతూ 2014లో బిజెపి ప్రభుత్వం ఏర్పడే సమయంలో రైతులకు అనేక హామీలను చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతాంగానికి మేలు చేస్తామని, రైతాంగం అనేక కష్టనష్టాలకు గురై ఉందని, స్వామినాథన్ కమిషన్ నివేదికను అమలు చేస్తామని,మద్దతు ధరలకు సంబంధించి ఒక చట్టాన్ని రూపొందిస్తామంటూ రకరకాల వాగ్దానాలు చేసిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఆ హామీలను ఏమీ అమలుకు నోచుకోలేదన్నారు. 2022 నాటికి రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని వాగ్దానం చేశారన్నారు. రైతులకు మద్దతు ధర అమలు చేస్తున్నామంటూ కాకి లెక్కలు చెబుతున్నారే తప్ప ఎక్కడా అమలు చేయడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ అందజేసిన రిపోర్ట్‌ను ప్రభుత్వాలు ఎక్కడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. 2020లో ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం రోడ్డుమీదకు వచ్చి రైతుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ ఏడాదిపాటు ఆందోళన కార్యక్రమం చేపట్టిందన్నారు.ఈ ఆందోళనకు దిగి వచ్చిన కేంద్రం రైతు సమస్యలన్నింటిని పరిష్కరిస్తా మంటూ రాతపూర్వక హామీ చేసిందన్నారు. దానిని సైతం కేంద్రం విస్మరించిందన్నారు.కేంద్ర బడ్జెట్‌లో రైతులకు చాలా తక్కువ నిధులు కేంద్ర కేటాయించిందన్నారు. రైతులను ఇబ్బంది పెట్టి కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా విధానాలను కేంద్రం అవలంభిస్తుందన్నారు. దానికి నిరసనగా 'క్విట్ ఇండియా డే'ని పురస్కరించుకొని ప్రభుత్వ కళ్ళు తెరిచే విధంగా దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా యన్నారు. ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాలే వెంగయ్య మాట్లాడుతూ క్విట్ కార్పొరేట్ అనే పేరుతో దేశం మొత్తం మీద రైతు సంఘాలు నిర్వహిస్తున్నా యన్నారు. స్వతంత్రోద్యమానికి ముందు క్విట్ ఇండియా ఉద్యమం ఏ స్ఫూర్తితో ఆనాడు నిర్వహించారో అదే స్ఫూర్తితో వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల పాత్ర ఎక్కువై , రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు. కార్పొరేట్ శక్తుల చేతుల్లో విత్తనాలు, ఎరువుల అమ్మకాలు, వ్యవసాయానికి సంబంధించిన అనేక రకాల అనుబంధ పరిశ్రమలన్నీ లాభాలు పెద్దఎత్తున గడిస్తుంటే వాటిని వినియోగించి పంట సాగుబడి చేస్తున్న రైతులు మాత్రం నష్టాలు చవిచూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన అనేక వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి మద్దతు ధరలు అమలు చేసే విధంగా చట్టాన్ని రూపొందించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సునీత, రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, షాన్‌వాజ్, గంగపట్నం రమణయ్య, టి.గోపాల్, పి.శ్రీరాములు, ఎఐటియుసి ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, బట్టా పెద్దబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.
6

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

సమస్యలు గాలికొదిలేస్తే ఊరుకోం

ప్రజాశక్తి-గుడ్లూరు: ఎక్కడ సమస్యలు అక్కడ వదిలేసి ప్రజల్ని ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులను హెచ్చరించారు. ఎంపీడీఓ వై వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. మండల సర్వసభ్య సమావేశానికి తొలిసారి ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గుడ్లూరు మండలంలో విద్యుత్తు సక్రమంగా సరప రా కావడం లేదని తరచుగా లో వోల్టేజ్ వలన విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్య తక్షణం పరిష్కారం చేయాలని విద్యుత్తు ఏఈకి ఎమ్మెల్యే సూచించారు. మండలంలో కుక్క కాటు బాధితులు ఎక్కువగా ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని కుక్కల నిర్మూలలకి పంచాయతీ అధికారులకి అనుమతి ఇవ్వాలని అధికారిని డాక్టర్ ప్రియాంక ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఐదు ఎకరాలు లోపు ఉన్న సన్న కారు చిన్న కారు రైతులకి ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీ మామిడి మొక్కలు పొలంలో పనులు ఎన్ఆర్ఈజీ ద్వారా నిధులు మంజూరు చేస్తామ నీ ఉద్యానవన శాఖ అధికారి బ్రహ్మ సాయి తెలిపారు. ఎంపీడీఓ వై వెంకటేశ్వర్లు ,ఏఓ రవికుమార్, సిడిపిఒ అరుణ ,అంగన్వాడీ సూపర్వైజర్ కామేశ్వరి, ఎంఈఓ 2 గోవర్ధన్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కందుకూరు: విజయవాడ నడిబొడ్డున బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన విషయం తెలుసునని మాజీ ఎంఎల్ఎ బుర్రా మధుసూదన యాదవ్ చెప్పారు. కందుకూరులో అంబేద్కర్ విగ్రహనికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కూటమి ప్రభుత్వం గురువారం రాత్రి అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకాన్ని సుత్తులతో ఇతర పరికరాలతో దాడి చేసి పగులగొట్టారని తెలిపారు. ఇది రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా భావిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు పాలభిషేకం చేసి, నిరసన కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు

జిజిహెచ్‌లో ఆధునిక పరికరాల ఏర్పాటుపై దృష్టి

మంత్రి వై. సత్యకుమార్

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి శ్రీ వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం జిజిహెచ్‌లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు బయ్యా రవి, బయ్యా వాసు, మరికొందరు దాతల సహకారంతో ఏర్పాటుచేసిన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రెండునె లల్లోనే పేదలకు మెరుగైన వైద్యసేవలందిం చేందుకు చర్యలు మొదలుపెట్టిందన్నారు. జిల్లా 1200మంది కిడ్నీ వ్యాధితో ప్రజలు బాధపడుతున్నారని, రాష్ట్రంలో సుమారు 11వేల కొత్త కేసులు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డయాలసిస్ సెంటర్లను విరివిగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిజిహెచ్‌లో ఆరు డయాలసిస్ యూనిట్లను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాతలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రోజురోజుకు కిడ్నీవ్యాధి గ్రస్తుల సంఖ్య పెరుగుతుందని, దేశంలో 3.40 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతుంటే, ప్రతిఏటా 2.30 లక్షల మంది కొత్తగా ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు మంత్రి చెప్పారు. వైసిపి ప్రభుత్వ పాలన గాడి తప్పి ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా అప్పుల భారం ఎక్కువైపోయిందన్నారు. అయినా పేదలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిసారిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రాని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్నప్పటికీ, స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా విరివిగా డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు అక్రమం

ప్రజాశక్తి-నెల్లూరురాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియమనిబంధనలకు విరుద్దంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి అక్రమంగా తొలగిస్తుందని, ఈ తొలగింపులు దారుణమని సిఐటియు జిల్లా అధ్యక్షులు తిప్పిరెడ్డి ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిల్డ్ అసిస్టెంట్లు పాల్గొని మంత్రి పి.నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లను నిబంధనలకు వ్యతిరేకంగా తొలగింపు దారుణమన్నారు. చట్టానికి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు ఖాదర్‌బాషా, ఇరగాలయ్య, వెంకటేశ్వర్లు, మస్తాన్, పిచ్చయ్య, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న టివివి ప్రసాద్

వరి పంటకు ఎరువులు తగ్గించడం మంచిది

ప్రజాశక్తి-కందుకూరు:మండలంలోని మాచవరం గ్రామంలో వరి పంటను మండల వ్యవసాయాధికారి వి. రాము శుక్రవారం పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి రాము మాట్లాడుతూ వరి రకం కే ఎన్ ఎం 1638 పంట 40-45 కాల వ్యవధిలో పిలకల దశలో ఉందన్నారు. రైతులు మిశ్రమ ఎరువులు వాడకం తగ్గించి , పొట్ట దశలో సూటి ఎరువులైన యూరియా 50 కిలోలు , పొటాష్ ఎరువులు 30కెజి ఒక ఎకరానికి వాడాలన్నారు. బ్యాక్టీరియల్ బ్లైట్(బ్యాక్టీరియా ఎండు తెగులు)ఆశించిందన్నారు. కాపర్ ఆక్సీక్లోరైడ్ 60 గ్రాములు, స్ట్రెప్టో సైక్లిన్ 2 గ్రాములు 20లీటర్ నీటిలో కలుపుకోని పిచికారి చేసి నివారించవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సి హెచ్. రోనీ రేచల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న ఎఒ రాము

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో కేన్సర్ పై అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన (వాల్ పోస్టర్)ను శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నేడు ప్రజలకు కేన్సర్ పై అవగాహన ఎంతో అవసరమని, 15 ఆగస్టు 2024 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమవుటకు ప్రభుత్వంతో పాటు రాష్ట్రస్థాయిలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం లో కలెక్టర్ ఓ. ఆనంద్, ఎస్పి జి. కృష్ణ కాంత్, కార్పొరేషన్ కమిషనర్, ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో గోరంట్ల శేషయ్య, శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, నరసాపురం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పేదవాడి పొట్ట కొట్టడం మంచిదికాదు-బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు:టీ దుకాణాన్ని తగుల బేట్టి పేదవాడి పొట్ట కొట్టారని మాజీ శాసనసభ్యులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ చెప్పారు. కందుకూరు అంకమ్మ దేవాలయం ఎదురుగా బుధవారం అర్ధరాత్రి టీ దుకాణాన్ని గుర్తు తెలియని దుండగులు తగుల పెట్టిన విషయం తెలిసిందే. తగలబడిన దుకాణాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. టీ స్టాల్ యజమాని మునగల కృష్ణారెడ్డిని పరామర్శించి తాము అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న టీ దుకాణాన్ని కక్షితో తగలబెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. అందరికీ టి అమ్మే కృష్ణారెడ్డిని నష్టపరచడాన్ని ఖండించారు. వైసీపీకి ముఖ్యంగా మహీధర్ రెడ్డి కి అనుచరుడుగా కొనసాగడం కక్ష పట్టి దుకాణం తగలబెట్టడని చెప్పారు. ఈ సందర్భంగా టీస్టాల్ యజమాని కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తన టీస్టాల్ తగలబెట్టడానికి రాజకీయ కోణం లేదని దీనిని ఎవరు రాజకీయం చేయొద్దని చెప్పారు. తాను ఎల్లప్పుడూ మహిధర్ రెడ్డికి అనుచరుడుగానే కొనసాగుతానని చెప్పారు. తన దుకాణం తగలబడడంలో రాజకీయాలు ఉండాయని తాను భావించటం లేదని స్పష్టం చేశారు.

టీషాపును పరిశీలిస్తున్న దృశ్యం

సంక్షేమం కోసమే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రజా సంక్షేమం కోసమే..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఆ వేదికలో బాధిత ప్రజల నుంచి వినతులు తీసుకోవడంతో సరిపెట్టుకోకుండా వీలైనంతమేరకు అక్కడికక్కడే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో కలసి మంత్రి నారాయణ, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి జి.కృష్ణకాంత్, కమిషనర్ , ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని, కేవలం మొక్కుబడిగా అర్జీలు స్వీకరించడం కాకుండా అవకాశం ఉన్నంత మేరకు ఆయా అర్జీలకు తక్షణ పరిష్కారం చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్, డిపిఒ సుస్మిత, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, డిఇఒ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.
2

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అనర్హత వేటుపై ఆంతర్యం బయటపెట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు:రెజ్లర్ వినేశ్ ఫొగట్ అనర్హత వేటుపై ఆంతర్యం బయట పెట్టాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం వినేష్ పోగట్ కు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై కూర్చొని నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భంగా నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ప్యారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ లో రెజ్లర్ వినేష్ పోగాట్ ఫైనల్ కు చేరుకుందన్నారు. బుధవారం రోజు రాత్రి ఫైనల్ ఆడాల్సిన వినేష్ పోగట్ పై దేశ ప్రజల గుండె పగిలేలా అనర్హత వేటు ప్రకటించిందని అన్నారు. అనర్హత వేటుపై సరైన సమాధానాలు చెప్పకుండా కాకమ్మ కథలు చెబుతున్నారని విమర్శించారు. ఏదైనా క్రీడాలో పాల్గొనక ముందే అన్ని విధానాలుగా విచారణ చేసిన తర్వాతే ప్రవేశం కల్పిస్తారన్నారు. అలా విచారణ చేసి క్రీడల్లో పాల్గొనడానికి అవకాశం కల్పించి ఫైనల్స్‌లో ఆడాల్సిన సందర్భంలో ఉండాల్సిన బరువు కంటే100గ్రా ఎక్కువ ఉన్నారనే సాకుతో అనర్హత వేటు వేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలియజేశారు. అంతే కాకుండా గత సంవత్సరం రెజ్లర్ ఫెడరేషన్ అధ్యక్షుడు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని గమనంలో పెట్టుకొని రాజకీయ కక్ష సాధింపు సాధించారా అని ప్రశ్నించారు. అవినీతి అక్రమాల క్రీడా శాఖపై సమగ్ర విచారణ చేపట్టాలని రెజ్లర్ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారులపై దర్యాప్తు చేపట్టాలని వినేష్ పోగాట్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు గణేష్, రాజేష్, సుబ్బరాయుడు, చిన్నపవన్, సురేంద్ర, అహ్మద్, షాజిద్, లోకేష్, అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

30,31 డివిజన్లలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు:కేరళ వయనాడులో వర్షవరద బీభత్సంలో కొండ చరియలు విరిగిన దుర్ఘటనలో వేలాదిమంది నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో కొత్తూరు రామకోట నగర్ 30, 31 డివిజన్లో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని వర్తకులు, ప్రజల నుంచి రూ. 5321లు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య సభ్యులు, కొండా ప్రసాద్ , రూరల్ కమిటీ సభ్యులు బి. నాగేశ్వరరావు, కండే కోటేశ్వరావు, ఎం. సుధాకర్ శాఖ కార్యదర్శి ఎస్.కె రహీం, పి. శ్రీనివాసులరెడ్డి, కార్యకర్తలు సుబ్రహ్మణ్యం, నాగభూషణం , నరసయ్య తదితర సిపిఎం, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న నాయకులు

పేదలకు మెరుగైన వైద్యం అందించండి

ప్రజాశక్తి-నెల్లూరు పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ వైద్యులకు సూచించారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలపై మంత్రి నారాయణతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎక్కడా రాజీపడకుండా వైద్యరంగానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.

సత్య కుమార్ సేవలు సమాజానికి అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సేవలు సమాజానికి అవసరమని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక జిజిహెచ్ లో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు:నగరంలో ఉన్నటువంటి ఇరిగేషన్ కాలువలు డ్రెయినేజీ కాలవలను ఆక్రమించి, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని దానిపై గృహాలు నిర్మిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కమిటీ డిమాండ్ చేసింది. సిపిఐ నగర ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజా సమస్యల పరిస్కార వేదికలో మంత్రి నారాయణ ను కలిసి వినతి పత్రం అందించారు.

సిఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు కందుకూరు సిఐగా కె వెంకటేశ్వరరావు ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఇప్పటి వరకు కందుకూరు సిఐగా పని చేస్తున్న నఫీజ్ బాషాని పలన్నాడు జిల్లాకి బదిలీ చేశారు.దాంతో ఉనతాది .కారులు వెంకటేశ్వరరావుని నియమి ం చడంతో బాధ్యతలు తీసుకున్నారు.

గుడ్లూరు సిఐగా మంగారావు

ప్రజాశక్తి-గుడ్లూరు గుడ్లూరు సర్కిల్ సిఐగా జి మంగారావు శుక్రవారం విధుల్లో చేరారు .స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం అమ్మకాలపై తగిన చర్య తీసుకుంటా మన్నారు .పేకాట ,కోడిపందేలు, జూదాలు జరగకుండా అరికడతా మన్నారు, శాంతి భద్రతల పరిరక్షిస్తామన్నారు ,ప్రమాదాల నివారణ కోసం తగిన చర్యలు తీసుకుంటా మన్నారు, గుంటూరు నుంచి గుడ్లూరు బదిలీ అయినట్లు తెలిపారు.

సర్పంచ్‌లకు రిఫ్రెష్‌పై శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని సర్పంచ్ లు ,పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెష్ ర్ ట్రైనింగ్ లో భాగంగా మహాదేవపురం ఎస్‌డబ్ల్యుసిషెడ్ వద్ద వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ విధానం, షెడ్ కార్యకలాపాల గురించి శిక్షణిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్రస్థాయి అధికారి ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ రామమనాధం, కందుకూరు ఎంపిడిఓ ఎ. ప్రమీలరాణి పాల్గొన్నారు.

భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు:చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అంటూ మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో వెంకటాద్రిపాలెం హెచ్.పి.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భోజనం ప్లేట్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేక్ ఏ చేంజ్ సొసైటీ మాజీ అధ్యక్షులు యాదాల శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని అభివృద్ధిలోకి వచ్చి పాఠశాలకు, మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు కామినేని పద్మజ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు రవ్వా శ్రీనివాసులు , జయవరపు కిషోర్ పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో జిజిహెచ్

ప్రజాశక్తి-నెల్లూరు
కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిరుపేదలకు వైద్యసేవలు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిజిహెచ్ ప్రస్తుతం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుందని,ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొండా అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో జరుగుతున్న అన్యాయాలపై సిద్ధపరచిన నివేదికను మంత్రికి అందజేశారు.

యాష్‌పాండ్ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :నేలటూరులోని ఏపీ జెన్కో యాష్ పాండ్ కట్ట తెగిన ఘటనపై న్యాయ విచారణ చేపట్టి బాధిత రైతాంగానికి, మత్స్యకా రులకు నష్టపరిహారం అందజేయాలని సిపిఎం జిల్లా కమిటీ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసింది. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు పాల్గొని సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికితీసు కొచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నాసిరకంగా బూడిద చెరువు కట్ట నిర్మించిన రైతు, మత్స్యకారుల నష్టానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. యాష్‌పాండ్ కట్ట నిర్మాణంలో పాలుపంచుకున్న చుట్టుపక్కల రైతులు నాణ్యాతా ప్రమాణాలకు అనుగుణంగా కట్ట నిర్మాణం జరగటం లేదని, ఎప్పటికైనా నష్టం జరుగుతుందని హెచ్చరించిన స్పందించని ఇంజినీర్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ ఘటనలో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకి మూడు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. స్థానికంగా ఉండే చేపల వేటపై ఆధారపడిన మత్స్యకారులు, గిరిజనుల దళిత కుటుంబాలకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యాష్ పాండు చుట్టూ ప్రాంతాల్లో ఉండే గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా నేలటూరు ,నేలటూరు పాలెం, పైనాపురం దేవరదిబ్బ గిరిజన కాలనీ సురక్షితమైన ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బూడిద మేట వేసి పొలాలు పనికిరాకుండా పోయాయి భవిష్యత్తులో తిరిగి ఆ పొలంలో మొక్కలు మొలిచే పరిస్థితి కూడా లేదన్నారు. ఈ బూడిద తో కూడుకున్న నీరు చుట్టుపక్కల బకింగ్ హామ్ కెనాల్ , పంట కాలువలలో చేరి సకల జీవరాసులు నాశనం అయ్యే పరిస్థితికి దారితీస్తుందన్నారు. ముఖ్యంగా చేపలు, రొయ్యలు, ఎండ్రకాయలు మిగతా జీవరాసులు జీవించే పరిస్థితి లేదన్నారు. సిపిఎం ముత్తుకూరు మండల కార్యదర్శి గడ్డం అంకయ్య , గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికే బూడిద చెరువు నిండిపోయి బూడిద గాలులకు ఎగిరి చుట్టుపక్కల గ్రామాల్లో ఇండ్లపై, తినే ఆహార పదార్థాలపై చేరి ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి బూడిద చెరువుకు వేసి ఉండే పైపులైన్లు తుప్పు పట్టిపోయి కాలం తీరి నిరంతరం లీకేజీలతో పంట పొలాలను నాశనం చేస్తున్నా యన్నారు. రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జనావాసాల మధ్య బూడిద చెరువు నిర్మించడం దుర్మార్గమన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పర్యావరణపై విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు జెడ్ . పి.బాలుర ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ - హర్ ఘర్ తిరంగ్ లో భాగంగా విద్యార్థులకు జై జవాన్ - జై కిసాన్ ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. నరసింహ మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ విద్యార్థులకు నేల, పర్యావరణ, కాలుష్యము, భూసారం - పరిరక్షణ, పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యత గురించి వివరించారు. పాఠశాల ఆవరణలో వ్యర్థ పదార్థాలు సేకరించి కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, లేదా కూరగాయ మొక్కలు లేదా పెరటి మొక్కలు వేసి,, విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గించవచ్చని తెలిపారు.వ్యవసాయాధికారి వి గీతా ప్రకాష్ మాట్లాడుతూ నేల రకాలు, సమస్యాత్మక నేలలు వాటి నివారణ గురించి, మట్టి నమూనాల సేకరణ గురించి వివరించారు. ప్రశ్నోత్తరాల పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మండల వ్యవసా యాధికారి వి.రాము ప్రైజ్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాలలోని సైన్స్ టీచర్లు ఎస్. విప్ర నారాయణ, ఎస్. కె.సందని బాషా, డి.శ్రీనిధి , సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పురపాలక పరిధిలోని శాంతి నగరం, నరసాపురం 1వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పిడికిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన చింతగుంట గోపాల్ రెడ్డి దాతగా వ్యవహరించి విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పలకలు, స్వీట్లు ఇచ్చారు. నాయకులు అల్లంపాటి వెంకటేశ్వర్లు రెడ్డి, అల్లంపాటి వెంకటరెడ్డి, లగుతోటి ప్రసాద్, లింగంగుంట ప్రసాద్, మొలబంటి నరేంద్ర, ఓబుల వెంకయ్య, మేకల శేఖర్, సోమ మస్తాన్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపి సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపి సెంటర్‌ను శుక్రవారం ఎస్‌వి ప్రజావైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్, వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ జె.ప్రణీత్ ప్రారంభోత్సవం చేశారు. మర్రిపాడుకు చెందిన ఫిజియోథెరపిస్ట్ వినోద్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ సెంటర్ కు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ ప్రణీత్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు వినోద్ డాక్టర్ ప్రణీత్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కుమార్, పయ్యావుల. రామకృష్ణ చౌదరి, తోడేటి అశోక్, తదితరులు హాజరయ్యారు.

పాఠశాల బాధ్యత కమిటీ వారిదే..

ప్రజాశక్తి-ఉదయగిరి : పాఠశాల యాజమాన్య కమిటీ అంటేనే పాఠశాల బాధ్యత అని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండిపాలెం మెయిన్ జిల్లా ఉన్నత పాఠశాల గండిపాలెం పాఠశాలలను ఆయన తనిఖీ చేసి విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే బాగా ఉన్నవని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాలను అభినందించారు.

బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మున్సిపల్ దుకాణాదారులు బకాయిలు వెంటనే చెల్లించాలని బుచ్చి నగరపాలక కమిషనర్ రమణబాబు తెలిపారు. శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అధికారులు సిబ్బందితో మున్సిపల్ షాపులపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. లక్షల రూపాయల మొండి బకాయిలున్నాయని, వాటిని సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి దోహద పడాలని వ్యాపారస్తులను కోరారు.

తహశీల్దారు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం మండల తహశీల్దారుగా శుక్రవారం వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యత స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లు మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

పేరు తొలగించడం హేయం

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడం హేయమైన చర్య అని బోగోలు వైసిపి మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శిలాఫలకంలో జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడంపై శుక్రవారం మండలంలోని వైసిపి నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు రఘు, మండల యువత నాయకులు మేకల శ్రీను మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పల్లి అంకయ్య, రమణయ్య, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షులు మేకల సుజాత, ఎంపిటిసి ఎ.కె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, నవాజ్, కళ్యాణ్, నాయక్ రసూల్, సమీవుల, ఉదయ్ కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

తహశీల్దారును కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వి.సుధీర్ బాబును శుక్రవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించారు. 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ యు.బాలకృష్ణ, నాయకులు గురునాథం శ్రీనివాసులు, నాగులూరు ప్రసాద్, నాగులూరు చిన్నబ్బయ్య, నాగరాజ కళ్యాణ్, అశోక్, సుకుమార్ తదితరులు ఉన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండలం నాగులవరం వాసులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్ర సతీష్ నాయుడు ఆదరణ కేంద్రానికి రూ.15వేల విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా ఇచ్చారు. కార్య క్రమంలో సతీష్ నాయుడు, ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-అనంతసాగరం మండలంలోని సోమశిల ప్రాజెక్టు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పి.అనూష శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె సీతారాంపురం ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సోమశిలకు బదిలీ అయ్యారు. ఎస్ఐ సుబ్బారావు నెల్లూరు విఆర్ కుబదిలీ చేస్తూ ఎస్‌పి కృష్ణకాంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి : "ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం" కింద వెంగళరావు నగర్ పి.హెచ్.సి. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ జవహర్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మాలినీదేవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రక్తహీనతను అధిగమించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ రమ్య, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, సిఒ ప్రసాద్, సూపర్‌వైజర్ సుగుణమ్మ, తదితరులున్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి మండల న్యాయ సేవాధికారక సంస్థ అధ్వర్యంలో శుక్రవారం శ్రీ సాయి జూనియర్ కాలేజీలో 'మాదకద్రవ్యాల నిర్మూలన'పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కావలి అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా, స్పెషల్ మేజిస్ట్రేట్ వై.పరుసురాం ముఖ్య అతిథిగా హాజరై అక్కడ ఉన్న స్టూడెంట్స్‌కు కొన్ని చట్టాలను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎస్.ఎక్స్ కెనడీ, లీగల్ ఎయిడ్ మెంబర్ న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి కళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, ప్రిన్సిపాల్ వలీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్కూల్ చైర్మన్‌గా షేక్.జరీనా ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాజమాన్య కమిటీ ఎన్నికలు ఉపవిద్యాశాఖ అధికారి కె.గోపాల్, ఎన్నికల పరిశీలకులు మణి కుమార్, ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పాఠశాల చైర్మన్‌గా షేక్.జరీనా, వైస్ చైర్మన్‌గా టి.మాధవి ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులతో ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కె.గోపాల్, ఎన్నికల పరిశీలకులుగా మణికుమార్, ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో పేదలకు మేలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కూటమి ప్రభుత్వం పేదల ప్రజలకు మేలు చేస్తుందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపిల ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద,బడుగు, బలహీన వర్గాలకు మంచి చేస్తుందన్నారు. అనంతరం కొలగాని రామయ్య సత్రం గురించి మాట్లాడుతూ బడా బాబుల కబ్జా కోరల నుండి ఈ స్థలానికి విముక్తి కల్పిస్తామన్నారు.

వెంకయ్య నాయుడును కలిసిన గ్రామస్తులు

ప్రజాశక్తి-వెంకటాచలం : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును చవటపాలెం గ్రామస్తులు మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెంకయ్య నాయుడుతో మాట్లాడుతూ ఎన్.సి.ఈ.ఆర్.టీ. కేంద్ర సంస్థకు గ్రామంలో తీసుకున్న భూములకు పరిహారం మంజూరు చేయమని కోరారు. కార్యక్రమంలో కందిమల్లి శ్రీనివాసులు నాయుడు, బట్టేపాటి శ్రీనివాసులు నాయుడు, వర్ధగల్లు వెంకటేశ్వర్లు, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే గిరిజనుల అభ్యున్నతి

ప్రజాశక్తి-నెల్లూరు : గిరిజనులందరూ చదువుకుని అభివృద్ధి చెందాలని, విద్యతోనే ఏదైనా సాధ్యమనే విషయాన్ని గిరిజనులకు అర్థమయ్యేలా వివరించి వారి ఉన్నతికి అందరూ తమ వంతు కృషిచేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. శుక్రవారం నగరంలోని బీవీ నగర్‌లో గల గిరిజన సంక్షేమ భవన్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఐటిడిఎ అధికారులు, గిరిజన సంక్షేమ నాయకులు హాజరయ్యారు.

ఈద్గా సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని రామకోటయ్య నగర్ ఈద్గా సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి మైనార్టీల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని ఈద్గా కమిటీ సభ్యులు, మైనారిటీ నేత ఆషిక్ అలీఖాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ, ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కలెక్టర్ ఒ ఆనంద్‌కు ఈద్గా కమిటీ సభ్యులు సమస్యను పరిష్కరించి తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

తక్షణమే బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-కావలి

కావలి డివిజన్‌లోని కావలి, జలదంకి, బోగోలు మండలాల్లోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు మే, జూన్, జులై 3 నెలల కూలి వేతనాలు ఇవ్వలేదని, తక్షణం పెండింగ్ బకాయి కూలి డబ్బులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వి.శివరామ సుబ్బయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రూ.2.50 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా, కేవలం రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. అందులో కూలీలకు చెల్లించాల్సిన బకాయి దాదాపుగా రూ.41వేలకోట్లు చెల్లిస్తే, మిగిలిన రూ.45వేలకోట్లు ఏ మాత్రం సరిపోవని, రూ.2.5లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించా లని ఆయన కోరారు. ఉపాధి పనుల్లో పనులు నిర్ణయించేందుకు కృషి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను స్థానిక నాయకులు వేధిస్తూ, వారిని రాజీనామా చేసి వెళ్లి పోవాలని ఒత్తిడి చేస్తున్నారని తగదన్నారు. ఉపాధి కూలీల కోసం పెట్టిన ఉపాధి పథకంలో సక్రమమైన వర్క్ ఆర్డర్లు పెట్టి, పనులు గ్రామాలలో చెరువులు, కుంటలు, పంట కాలువలు, రోడ్ల అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 కూలి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే డివిజన్ కేంద్రమైన ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని మాల్యాద్రి హెచ్చరించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పేముల సీతారామయ్య, ఎం.రాధాకృష్ణ, కె.వి.పి.ఎస్. జిల్లా కమిటీ సభ్యులు కె.జూన్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

వ్యవసాయాన్ని ఆదుకోవాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

వ్యవసాయాన్ని ఆదుకోవాలని కనుమరుగై పోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుసంఘం సిపిఎం నాయకులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాకు వెంకయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించకుండా ఉండాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ రంగాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం చేయాలని రైతుల పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. పేదల భూములకు జాతీయ ఉపాధి హామీ పథకం అమలుపరిచి భూములను అభివృద్ధి పరచాలన్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, సిపిఎం, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న నాయకులు

'నేమ్స్'లో నాగసాకి దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

స్థానిక పుచ్చలపల్లి వారి వీధిలోని 'నేమ్స్' స్కూల్లో శుక్రవారం కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక 'నాగసాకి డేను' సందేశాత్మకంగా నిర్వహించారు. సభకు ఎస్.వెంకయ్య అధ్యక్షత వహించారు. పట్టణ కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్ జన విజ్ఞాన వేదికను, సభ్యులను పరిచయం చేశారు. వెంకయ్య మాట్లాడుతూ హిరోషిమా డే జడ్పీ బాలికల పాఠశాలలో నిర్వహించామన్నారు. భావిపౌరులైన విద్యార్థులు ప్రపంచ యుద్ధాలు లక్షలాది అమాయకుల ప్రాణాలు హరించడం బాధాకరమన్నారు. ప్రపంచ శాంతి ఎంత అవసరమో తెలుసుకోవాలన్నారు. జనవిజ్ఞాన వేదిక కార్యవర్గ సభ్యురాలు సి.శారద మాట్లాడుతూ 1939-45 వరకు జరిగిన రెండవ ప్రపంచయుద్ధం జరిగిన తీరు, ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాలు బ్రిటన్, జర్మనీ, ఇటలీ, అమెరికా, జపాన్, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాల సామ్రాజ్య కాంక్ష పేద బడుగు బలహీన దేశాలను విధ్వంసం చేశాయన్నారు. ప్రభుత్వ డాక్టర్ రమ్య సైకాలజిస్ట్, మరో డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య మైన జీవితం, ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందన్నారు. వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాలను ఎలా కాపాడుకోవాలో తెలిపారు. జిల్లా జనవిజ్ఞాన నేత జానకిరామ్ మాట్లాడుతూ జెవివి ఆశయాలను విద్యార్థులు అవగాహన చేసుకుని శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని, స్నేహ భావంతో పరస్పరం మెలుగుతూ దేశభక్తి ప్రపంచశాంతిని పెంపొందించేందుకు నిరంతర కృషి చేయాలన్నారు. పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భావితరం పౌరులుగా అశాస్త్రీయతను నిర్మూలించి, మూఢనమ్మకాలను విడనాడాలని కోరారు. సమావేశంలో రిటైర్డ్ ఎంఇఒ, జెవివి బాధ్యులు కల్లయ్య, కోశాధికారి సుబ్బరామ శర్మ, హెడ్‌మాస్టర్ ఎన్.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు

ఉప సర్పంచ్ సౌజన్యంతో రహదారులు శుభ్రం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు ఎస్‌సి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కర్ర, తుమ్మ చెట్లు పెరిగిపోయి రాకపోకలకు కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో కాలనీకి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు యువ నాయకుడు జి.ప్రవీణ్ చొరవ తీసుకొని ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతో కాలనీవాసులు ఇబ్బందుల గురించి వివరించారు. ఆయన వెంటనే స్పందించి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించేలా చేయాలని యువ నాయకులకు సూచించారు. దాంతో ఉపసర్పంచ్ సౌజన్యంతో యువ నాయకులు ప్రవీణ్ దగ్గర ఉండి కాలనీలోని అన్ని రోడ్లకు ఇరువైపుల ఏపుగా పెరిగిన చెట్లను తొలగించడంతో ఇబ్బందులు తొలిగాయి. చెట్లు పెరిగినందు వల్ల విష పురుగులు సంచారం అధికమై రాత్రి పూట రాకపోకలు సాగించాలి అంటే హడాలెత్తి పోతున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి కొంతవరకు ఉపశమనం కలిగిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో కాలనీలోని వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఉపసర్పంచ్ తెలియజేసినట్లు యువనాయకులు తెలిపారు.

రోడ్డును శుభ్రం చేస్తున్న దృశ్యం

4నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- వినూత్న రీతిలో పారిశుధ్య కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి-కావలి

డైలీ వేజెస్ కార్మికుల నాలుగు నెలల వేతనాలు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం కావలి మున్సిపల్ కార్మికులు పట్టణంలో భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీలో 57మంది పారిశుధ్య విభాగంలో డైలీ వేజెస్ కార్మికులుగా 2016 నుండి కొనసాగుతున్నారన్నారు. వీరికి ఏ ప్రభుత్వం వచ్చినా నెలనెలా ఒకటో తేదీన వేతనాలు అందడం లేదన్నారు. అధికారులకు ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఆడిట్లో సమస్యలు వస్తున్నాయని, వంకలు చెబుతున్నారని, పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల శాతాన్ని పెంచడంలో వాటి అనుమతులు పొందడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సైతం నేటికి 9వ తేదీ వచ్చిన ఇంతవరకు వేతనాలు అందలేదని వాపోయారు. సంస్థ కోసం పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడే పారిశుధ్య కార్మికులపై వివక్షతను ప్రదర్శిస్తున్నారని తక్షణం పైసమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, వెంకటేశు, పట్టణ నేతలు ప్రభావతి, రాజేష్, వెంకటరామయ్య, రమాదేవి, పద్మమ్మ, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

అసత్య ప్రచారాలను మానుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

అసత్య ప్రచారాలు చేస్తున్న ఓ టివి న్యూస్ ఛానల్ వాటిని మానుకోవాలని నియోజవర్గ 8 మండల టిడిపి నాయకులు విమర్శించారు. వింజమూరులోని టిడిపి ప్రధాన కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్‌పై అసత్యపు ఆరోపణ చేస్తూ ప్రసారమైన వార్తలు పూర్తి అవాస్తమని వారు మీడియా ద్వారా తెలిపారు. ఉదయగిరి మాజీ మార్కెటింగ్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకుండానే అసత్య ప్రచారాలు చేసి బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయాలని అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులపై నిరాదారణమైన ఆరోపణ చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ చిరంజీవి రెడ్డి, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, జలదంకి మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, సీతారాంపురం మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మాలేపాటి వెంకీ, సాంబయ్య, చల్లా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రీ ఆడిట్ నిర్వహించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ఆమెనిచెరివెళ్ల ఫీల్డ్ అసిస్టెంట్‌పై రీ ఆడిట్ నిర్వహించాలని గ్రామ టిడిపి నాయకులు గాలిబోయిన సుబ్బరాయుడు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలోని ఉపాధి హామీ కల్పించకుండా 30 నుంచి 40మంది పేర్లు దొంగ మస్టర్లు నమోదు చేసి అవినీతికి పాల్పడ్డాడన్నారు. గ్రామానికి వచ్చిన ఆడిట్ వాళ్లకు ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన అవినీతి గురించి సాక్షా ఆధారాలతో ఇచ్చానన్నారు. డిఆర్‌పిలు చేతులు కలపడంతో గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడలేదని బహిరంగంగా చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను రీ ఆడిట్ నిర్వహించాలని ఆయన కోరారు.

రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్విట్ కార్పొరేట్ నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుతో దేశంలోని 500 రైతు సంఘాల, ప్రజాసంఘాల కార్మిక సంఘాలు క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ రంగంలో కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రూ.65లక్షల కోట్లు లావాదేవీలు వ్యవసాయ రంగంలో ఆహార రంగంలో జరుగుతున్నాయని, ఇవన్నీ ప్రయివేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించడం, పురుగు మందులు ప్రయివేట్ శక్తులకు అప్పగించడం, పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించకపోవడం, రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం బలవంతంగా రైతుల నెత్తిన ప్రయివేట్ శక్తుల దోపిడీని ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. ఇప్పటి వరకు దేశంలోని వివిధ ప్రభుత్వ రంగసంస్థల ఆస్తులను ప్రయివేటీకరణ పేరుతో అదానీ, అంబానీ లాంటి వారికి అప్పగించడం చూస్తున్నామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వ్యవసాయ రంగ కార్పొరేటీకరణను వ్యతిరేకించాలని ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘం, మహిళా సంఘం వివిధ కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణ ప్రసాద్, మండల రైతు సంఘం అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణమోహన్, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సెక్రటేరియెట్ సభ్యుడు ఎం.నాగేంద్ర, ఐద్వా నాయకులు లక్ష్మమ్మ, పద్మమ్మ, టైలర్స్ యూనియన్ నాయకులు మహబూబ్ భాషా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దశయ్య, వ్యకాసం నాయకులు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

ఇసుక ఉచితంగా అందజేయాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల సమయంలో భవన నిర్మాణ కార్మికులకు టిడిపి నాయకులు చేసిన హామీ మేరకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపించాలంటూ మంత్రి నారాయణకు, కలెక్టర్ ఒ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, అల్లాడి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ రంగం కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందుల ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆవుల పెంచలయ్య, ఎం.చిరంజీవి, సంపూర్ణమ్మ, పసుపులేటి మల్లి,బాలరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కోలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనశాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణమ్మ, ఉపాధ్యక్షులు అల్లంపాటి సుధాకర్ రెడ్డి, ఎంఇఒ కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు, ఉపాధ్యాయులు మెటుకూరు సుబ్బారెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేత సుబ్బారెడ్డి, కేత శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్దన్ రెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాండ్ర రాగమ్మకు ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కాండ్ర రఘురామ నాయుడు తల్లి కాండ్ర రాఘమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నాగులవరంలోని వారి నివాసానికి విచ్చేసి ఆమె మృతదేహాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు టిడిపి నాయకులు ఉన్నారు.

నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కోవూరు : 9వ తరగతి చదువుతున్న ఓ గిరిజన బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రూరల్ డిఎస్‌పి గట్టమనేని శ్రీనివాసులు తెలిపారు. కోవూరు పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిర్యాదు చేసిన కొన్ని గంటలలోనే నిందితుడిని అరెస్ట్ చేసిన ఎస్ఐ రంగనాథ్ గాడ్‌ను అందుకు సహకరించిన సిబ్బందిని అభినందించారు.



'మన్నేటి'కి ఎంఇఒ అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డిని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లి పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.బలరామయ్యని అభినందించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో శుభ్ దిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి తన పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు చికెన్ బిర్యానీ, స్వీట్స్, అరటి పండ్లు, ఐస్ క్రీమ్స్ అందించినందుకు ఆయనను అభినందించారు. మన్నేటి వెంకటరెడ్డితో కలిసి ఎంఇఒ మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

విత్తనాలు ఉత్పత్తిపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని లింగంగుంట, బొమ్మవరం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం, గ్రామీణ విత్తనాలు ఉత్పత్తిపై రైతులకు వ్యవసాయ అధికారి శైలజ కుమారి అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి గీత కుమారి, సేల్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అనంతసాగరం మండలం వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేంద్ర పాల్గొన్నారు.

ఏకలవ్యుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం..

ప్రజాశక్తి-కావలి

వచ్చే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాటికి పట్టణంలో "ఏకలవ్యుని కాంశ్య విగ్రహం" ఏర్పాటు చేస్తామని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఒక కళ్యాణ మండపంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉండి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలని, తద్వారా అందరూ ఆర్థికంగా బలోపేతం కావచ్చని తెలిపారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ వికె శీనానాయక్, తలియాకుల వెంకటేశ్వర్లు, రాపూరు కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, నారయ్య, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో కోలా ఓబయ్య, కోలా పెంచలయ్య జ్ఞాపకార్థంగా కుమారులు అనంతసాగరం ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ఆగస్టు 15న ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు అందజేయనున్నట్లు ప్రధానోపా ధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం ప్రతిభా పురస్కారాల ప్రశంసా పత్రాలను, మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేల నగదును ప్రధానోపాధ్యాయురాలుకు కోలా చంద్రశేఖర్ అందజేశారు. ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేత సుబ్బారెడ్డి, విశ్రాంతి హెచ్ఎం పాపిశెట్టి నరసింహులు, తదితరులున్నారు.

టిపిగూడూరు ఎస్ఐగా వీరేంద్ర బాబు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తోటపల్లిగూడూరు ఎస్ఐగా జి. వీరేంద్ర బాబు నియమితులయ్యారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న జంపాని కుమార్ దగదర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో ఇందుకూరుపేట పోలీసు స్టేషన్ లో ఎస్ఐగా పనిచేస్తున్న వీరేంద్రబాబు నియమితులయ్యారు.

మంత్రికి ఎంఎల్ఎ మెమోరాండం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రులకు సంబంధించి నూతన భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి సత్యకుమార్‌కు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మెమోరాండం అందజేశారు. శుక్రవారం ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మంత్రి సత్యకుమార్‌ను నెల్లూరు నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, ముంగమూరు శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి ఉన్నారు.

సిఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.గంగాధర్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సిఐగా విధులు నిర్వహిస్తున్న జి.వేణు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గంగాధర్ ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించడంతో సర్కిల్ పరిధిలోని పలు స్టేషన్ల ఎస్ఐలు ముత్యాలరావు, విశ్వనాధరెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డిలు ఆయనను శాలువాలు కప్పి బొకేలతో సత్కరించి స్వాగతం పలికారు.

వైద్యాధికారులు పర్యటన

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని అనంతవరం పంచాయతీలో శుక్రవారం దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పర్యటించారు. ఫ్రై డే డ్రైడేలో భాగంగా లార్వా సర్వే, ఫీవర్ సర్వే చేయించారు. జ్వరం కేసులు నమోదు అయినట్లు తెలిసిన వెంటనే సదరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఖిల ఆదేశాల మేరకు గ్రామంలోని వైద్యాధికారులు ప్రతీ ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లార్వా ఈ విధంగా ఉత్పత్తి అవుతుందో విషయాన్ని ప్రజలకు వివరించారు. లార్వా ఉత్పత్తి కాకుండా ఉండేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కోవూరు ఎస్‌యుఒ నాగరాజు, స్థానిక పిహెచ్‌సి హెచ్‌వి విజయమ్మ, ఎంఎల్‌హెచ్‌పి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

వింజమూరు మండలంలో అన్న క్యాంటీన్‌ను శాసనసభ్యులు కాకర్ల సురేష్ దాతృత్వంతో శుక్రవారం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి ప్రారంభించారు. మాజీ ఎఎంసి చైర్మన్ చంద్ర మధుసూదన్ రావు, దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, రఘునాథరెడ్డి, దంతులూరి వెంకటేశ్వర్లు, సిహెచ్ బయ్యన్న, ప్రభాకర్ రాజు, చల్ల వెంకటేశ్వర్లు, మట్ల లక్ష్మయ్య గంగిరెడ్డి నారాయణ పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 929పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 762పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 154పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 51ఎన్ బి 91, సిఆర్ 12 ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 13పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.358 కాగా కనిష్ఠ ధర రూ.204, సగటు ధర రూ.291.25 నమోదు కాగా, 13మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతదేవరాయపల్లి గ్రామంలో శుక్రవారం చెత్త నిర్మాణ కేంద్రంలో రెండో రోజున గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్తను ఎరువుగా మార్చే విధానం గురించి సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఆయన అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు తిరుపతయ్య, మోహన్ కిషోర్, పుల్లయ్య, పవన్, అరుణ్, గ్రామ సర్పంచులు లక్ష్మీదేవి, బుజ్జమ్మ, లక్ష్మమ్మ, చలంశెట్టి పెంచలయ్య పాల్గొన్నారు.

తహశీల్దారును కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామకృష్ణను శుక్రవారం జనసేన మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్‌బాషా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల నాయకులు, షేక్ అబీద్ అలీ, భానుచంద్ర, రియాజ్, ఫిరోజ్, చంద్రారెడ్డి, నాయబ్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చిత్ర పటాన్ని బహూకరించారు.

ఇంజినీర్లే కీలకం

ప్రజాశక్తి-కావలి : దేశ అభివృద్ధిలో ఇంజనీర్‌లదే కీలకపాత్ర అని కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణంలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సౌకర్యాలు ఉపయోగించు కొని నిర్దిష్ట లక్ష్య సాధన దిశగా విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని సూచించారు. కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్‌నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, అన్నివిభాగాల అధిపతులు పాల్గొన్నారు.